# పలనాటి వీరచరిత్ర

## బాలచంద్ర ఘట్టము



# ముందుమాట

నన్నయ్య మొదలుకుని 19వ శతాబ్దము వరకు ప్రబంధ సాహిత్యమే ఉత్తమ కవితా రచనకు తోడ్పడినది. శ్రీనాథుడి "పలనాటి వీర చరిత్ర" ఒక మినహాయింపు. ఇది తెలుగు వారి చరిత్ర. 11వ శతాబ్ధిలో జరిగిన చరిత్రను శ్రీనాథుడు 14, 15వ శతాబ్ధములలో మంజరీ ద్విపదగా రచించినాడు. బహుశా అప్పటికే ఈ కథ జానపదులు గేయ రూపములో పాడుకుంటూ ఉండవచ్చు. శ్రీ నాథుడు పలనాటి సీమలో ఉన్నప్పుడు విని గ్రంథస్తము చేసి ఉండవచ్చు. మంచి కథకు శ్రీనాథుడి ప్రతిభ తోడయ్యింది. ఈ కథలో ఉన్న అంశాలు, కథా గమనము, పాత్రల నడవడిక, యుద్ధానికి దారితీసిన కారణాలు, హేతువులు, వాగ్వివాదాలు, దృశ్య వివరణ అన్నీ కలిపితే ప్రపంచములోని ఉత్తమ గ్రంథముల స్థాయిలో నిలుస్తుంది. శ్రీనాథుడి పలనాటి వీర చరిత్ర చదువుతున్నప్పుడు నాకైతే ఒళ్లు గగుర్పొడిచి, ఉద్రేకం కలిగింది. అచ్చ తెలుగులో చెప్పాలంటే "దిమ్మ తిరిగింది". కొంచెం పరిశీలిస్తే పగలు, ప్రగల్భాలు జాతిని నాశనము చేస్తాయి అని అర్థమయ్యింది. 11వ శతాబ్దములో తమలో తమ కొట్టుకుని, తెలుగు దేశములోని నలుమూలల నుంచి సేనలు పోగు చేసి అందరూ నాశనమై, ఉత్తర భారత దేశానికి చేరుకున్న ముస్లిం సేనలు దక్షిణాది చేరటానికి దారి సుగమము చేశారు.

ప్రతి సంవతరము జరిగే మనబడి సాంస్కృతికోత్సవాలలో మా ప్రమోదం తరగతి పిల్లలు ఒక నాటకముగా బాలచంద్ర ఘట్టాన్ని ప్రదర్శించారు. షుమారు 1910 ప్రాంతములలో ఉమాకాంత విద్యాశేఖరులు ప్రకటించిన శ్రీనాథుడి పలనాటి వీరచరిత్ర, బాలచంద్ర ఘట్టములో నుండి ద్విపదలు తీసుకుని తయారు చేసిన నాటిక ఇది. ఉమాకాంత విద్యాశేఖరులు తాళపత్ర గ్రంధాలను సేకరించి, పరిశోధించితమ పుస్తకము ప్రకటించామని వ్రాసుకున్నారు.

మా పిల్లల ప్రదర్శనకు కేటాయించింది 20ని. మాత్రమే. ఇందులోని ప్రతి అక్షరము ఆ గ్రంథములోనిదే (నరసింగ రాజుది తప్ప), కాకపోతే కథాగమనము కాపాడుకుంటూ అక్కడక్కడి పంక్తులు కలిపి తయారు చేసాను. ఛందో భంగమైనదని పండిత వర్గం ఆక్షేపించవచ్చు. ఈ తప్పు నాదే.

భారత దేశములో కూడా Shakespeare drama original poetryతో నాటకము ప్రదర్శించామని గొప్పలు చెప్పుకుంటారు. ఈ నాటకాన్ని వచనములో తయారు చేయవచ్చు. కానీ అమెరికాలో నా దగ్గర తెలుగు నేర్చుకుంటున్న పిల్లలతో శ్రీనాథుడి పద్యాలతోనే ప్రదర్శించాలని నాకు ఒక పట్టుదల. అలాగే ప్రదర్శించాము. తల్లులు పిల్లలని పాత్రోచితముగా వస్త్రధారణ, అలంకరణ చేసారు. పిల్లలు చాలా బాగా చేసారు. అందరూ తెగ మెచ్చుకున్నారు. ఈ విజయం మాత్రం పిల్లలదే.

బ్రహ్మనాయుడు: బాలచంద్రుడి తండ్రి. వివేకవంతుడు, బుద్ధిశాలి, యుక్తిమంతుడు. యుద్ధతంత్రము తెలిసినవాడు, యోధుడు. అన్ని కులాలవారూ సమానులే అని, చాపకూడు అనే సహపంక్తి భోజన పద్ధతిని ప్రవేశపెట్టినవాడు. బాలుడైన మలిదేవరాజుకి ముఖ్య మంత్రిగా, అండగా ఉన్నవాడు.

Brahma Naidu: Father of Balacandrudu. A very wise man, a war hero himself.
He is the caretaker and chief minister of the young king,
Malideva

ఐతమ్మ: బాలచంద్రుడి తల్లి. బ్రహ్మనాయుడి భార్య
Aitamma: Balacandrudu's mother, wife of Brahma Naidu

మాంచాల: బాలచంద్రుడి భార్య
Mancaala: Balacandrudu's wife

నలగామ రాజు: ప్రత్యర్థి; వైరి రాజు, గురిజాలకు రాజు
Nalagama Raju: The opposing king. Antagonist. King of Gurijala

నరసింగ రాజు: నలగామ రాజుకి తమ్ముడు, నలగామ రాజు వర్గానికి చెందినవాడు
Narasinga Raju: Nalagama Raju's step brother.

నాగమ్మ: నలగామ రాజుకి మంత్రిణి. యుక్తిమంతురాలు. యుద్ధ నీతి తెలిసిన వీర వనిత.
Nagamma: Chief Minister to Nalagama Raju. A very wise woman. A strategist in state affairs and war. A warrior woman.

భట్టు: సంధి యత్నము కొరకు నలగామరాజు వద్దకు పంపిన రాయబారి.
Bhattu: Diplomat sent to the court of Nalagama Raju to negotiate peace.

మలిదేవ రాజు: మాచర్లకు రాజు. బాలుడు.
Malideva Raju: The young king of Macerla

కన్నమ దాసు: కుల నిర్మూలన కొఱకు బ్రహ్మనాయుడు కన్నమదాసుని దత్త పుత్రుడుగా స్వీకరించినాడు. మలిదేవ రాజుకి సేనాని. యోధుడు.
Kannama Dasu: Brahma Nayudu's adopted son; as part of his efforts to remove caste barriers and equality to all. Army General for Malideva Raju

# ఉపోద్ఘాతము



చిన్నారి పొన్నారి చిఱుత కూకటి నాడు రచియించితి మరుద్రాజచరిత్ర
నూనూగు మీసాల నూత్న యౌవనమున శాలివాహన సప్తశతినొడివితి
సంతరించితి నిండుజవ్వనంబునయందు హర్ష నైషధ కావ్య మాంధ్రభాష
భ్రౌఢ నిర్భరవయః పరిపాకమున కొనియాడితి భీమ నాయకుని మహిమ

బ్రాయిమింతకు గైవాలకుండ
గాశికాఖండమను మహాగ్రంధమేను
దెలుగు చేసెద గర్నాట దేశ కటక
పద్మనహేళి శ్రీనాధ భట్టుసుకవి

అని తను రచించిన కావ్యముల గురించి ఘనముగా చాటుకున్నాడు శ్రీనాధ భట్టు.



# అవతారిక

శ్రీనాథుడు పలనాటి వీర చరిత్ర కూడా రచించాడు. ఇది తెలుగు భారతము. మహాభారతము వలనే ఇది అన్నదమ్ముల మధ్య జరిగిన సంగ్రామము. ఆ కథ ప్రారంభిస్తూ మాచెర్ల చెన్నకేశవుడు పలనాటి వీర చరిత్ర తనను వ్రాయమని అడిగాడని చెబుతూ, శ్రీనాథుడు ఇలా అన్నాడు..

శౌర్యంబు పుణ్యంబు సమకూర్చినట్టి
పలనాటి వీరుల భాగవతంబు
ప్రకటితంబుగ నీవు రచియించి మాకు
అంకితంబొనరింప ననువొందు సూవె
అనుచును శ్రీకాంతుడడిగిన పిదప
మేల్కాంచి మనమున మేలయ్యెననుచు
విలసిల్లు పలనాటి వీరుల చరిత
జనులెల్ల భక్తిచే చదువుట కొరకు
మంజరీ ద్విపదగా మన్నించి నేను
చెప్పబూనితి వచః శ్రీమెరయంగ

ఇప్పుడు మిల్పిటాసు ప్రమోదము, ప్రభాసము బాల బాల బాలికలు, శ్రీ నాథ విరచితమైన పలనాటి యుద్ధము నుండి బాలచంద్ర ఘట్టము నాటిక బావ గర్భితముగా ప్రకటించుతారు. ఇందులోవి అన్నీ శ్రీనాథుని పద్యాలు.

# మొదటి అంకము

పలనాటి వీర చరిత్రలో సంగ్రామమునకు ముందు జరిగిన రాయభార ఘట్టము ఈ అంకము. నలగామ రాజ కొలువులోకి సంధి ప్రయత్నము కోసము బ్రహ్మ నాయుడు, మలిదేవ రాజ పంపిన రాయబారి భట్టు వస్తాడు.



భట్టు: ధరణీ ధరేంద్ర, నలగామ రాజా,
పగవృద్ధి బొందించు భ్రష్టులె కాని
అడగించు నేర్పరు లవనిలో లేరు
పోరు మంచిది కాదు భూమినెక్కడను
పాడౌను దేశంబు పగమించెనేని
ప్రజలెల్ల నశియించి పారిపోవుదురు
బండారమునకు పైకంబు లేదు
మేకొని మీలోన మీరు పోరాడ
చూచు వారికి జలకనయౌను
ఐకమత్యము చెడు నద్దాని తోడ
చెడును యశంబును చెడును శౌర్యంబును
చెడును రాజ్యంబులు చెడ్డ పిమ్మటను
దేశంబు పరనృపాధీనమౌనుమ్ము
ఉభయవాదులు మీరలొక్కటి కనుక
నయమొప్పజెప్పితి నా మాట వినుడి



నాగమ్మ: కలిగిన బలిమియు కలిమియునిడిచి
మగటిమి విడనాడి మానంబుదూలి
పంచి భూమి నొసంగ పంతంబుగాదు
కయ్యంబు చేయుట ఘనవిచారంబు
ఇద్దరు రాజులై యేర్పడిరేని
అవనిలో వలనాజ్ఞ కమరికయౌనె
సిరిపొత్తు చెల్లును గాని
ఆజ్ఞ పొత్తిచ్చుట అది నీతిగాదు

పాండవులకు భూమి పాలిచ్చి పిదప
కౌరవులేమైరి కార్యమర్మజ్ఞ
నీవెరుంగని నీతి నేనెరుంగుదునె?



నలగామరాజు: మలిదేవ రాజు, బ్రహ్మనాయుడు వారి సైన్యము నా ముందు ఎంత?

నాతో బోరాడ నరులెంతవారు?
సేనాధిపతి లేడు, సేనలు లేవు
బలువైన శూలాల బండ్లును లేవు
కరితురగంబులు కాలిమనుసులు
లెక్కింపగా లేవు వారలకు
నేనెరుంగనిబల మెప్పుడువచ్చె
కూడి గుంపైయున్న గున్నయౌ చింత
చెట్టుక్రిందకు లేదు శిబిరమంతయును

ప్రాణముల్ వలసిన బాలరాజులను
తిన్నగా దోడ్కొని తిరిగి పొమ్మంచు
పట్టుబుద్దిగా జెప్పు బ్రహ్మనాయునికి



నాగమ్మ: కామ భూపతి పాద కమలంబులాన
కరిచేత ద్రొక్కింతు గట్టిగా నిన్ను
భట్టువాడవుగాన బ్రతుకనిచ్చితిని
దైవంబు నీ పాల దయ చేసినాడు
వీరులు ఘనులని వెరపింప రాకు
సమరంబులో వారు సమయంగగలరు
మశ కాళి తేనెలో మడసిన రీతి
మిడుతలు చిచ్చులో మిడిసి పడ్డట్లు
మా చేత జచ్చు మన్నీల బలము
అన్నదమ్ముల మేర లడగె సిద్దంబు
వాజల పైబడి వడితోడబోరి
గురుతుగా శిరములు కుప్పలు చేసి
మత్తకరులచే మత్తించి విడుతు
పయనమై దండెత్తి వత్తుము మేము

మేము యుద్ధమునకు వచ్చినప్పుడు, పారిపోకుండా నిలువమని బ్రహ్మ నాయుడికి చెప్పు.
ఫో.



నరసింగ రాజు:  ఈ పల్నాటి రాజ్యం మా పెద తల్లిగారు మైలమా దేవికి అరణము. అనగా     ఆవిడ రాజ్యము. అరణము కాబట్టి, మా అన్నగారు నలగామ రాజకి చెందుతుంది, రాజ్యము పంచుకోటానికి మలిదేవాదులకు ఏ హక్కూ లేదు.

అయినా, పంచి ఇచ్చాము. మాచెర్ల పట్టణము కట్టుక్కోటానికి రొక్కము ఇచ్చాము. చేతకాక కోడి పందాలలో ఓడిపోయి, మళ్ళీ రాజ్యం కావాలని బిచ్చమెత్తుకుంటున్నారా?

ఆ రోజ కోడి పందెములలో ఓడిపోయినారే, అప్పుడు మీ మాచెర్ల కోడి పుంజలకు రోషములు లేవు, ఇప్పుడు మీ మాచెర్ల రాజలకు మీసాలు లేవు. ఉంటే భండన భూమిలో నిలబడి పోరాడండి.

భట్టు, ఇక్కడి నుంచి ఫో. పోయి మీ మలిదేవరాజు కి, బ్రహ్మ నాయుడుకి ఇదే మాట చెప్పండి. ధైర్యముంటే భండన భూమిలో నిలబడమని చెప్పండి.

ఈ రకముగా సంధి ప్రయత్నము విఫలము అవుతుంది.

# రెండవ అంకము



మాచర్ల అంతఃపురములో బ్రహ్మనాయుడి భార్య, బాలచంద్రుని తల్లి కూర్చుని ఉంటుంది.

రాయబారము జరుగుతున్న సమయములోనే, బ్రహ్మనాయుడి కొడుకు బాలచంద్రుడు, తల్లి ఐతమ్మతో, భార్య మాంచాలతో యుద్ధానికి వెళతానని చెపుతాడు.

బాలచంద్రుడు తల్లి ఐతమ్మ దగ్గరకి వస్తాడు.

ఐతమ్మ: ఆటపాటల పైన అలసితివేని
వినవయ్య బాలుడ విశదంబుగాను

విభుధుల విప్రుల పిల్వగబంచి
వినుము భాగవతంబు విజ్ఞానమొదవ
భారత రణ కథ పాటించి వినుము



బాలచంద్రుడు: తల్లీ, నువ్వు చెప్పేది కథ. నేనిప్పుడు యుద్ధానికి వెళ్తాను, నేను చెప్పేది విను

శ్రీ వీర సత్వంబు చిక్కంగ బట్టు
సామ్రాజ్యతరువెండి చచ్చెడునపుడు
శ్రీ వీర రక్తంబు చిగిరింపజేయు
రాజ సేవకులకు రణమే సుఖంబు

బిరుదశూరుడగాని పిన్ననుగాను
మగువలుండెడు నట్టి మందిరంబందు
ఉండుట శూరులకుచిత కార్యంబె
యెక్కువ పల్కక యిక నూరకుండు



మాంచాల: కమల బాంధవ తేజ కరుణాలవాల
వినతాత్మజనిలావు వెస నీకు గలుగు
సామీర కుండిన సాహసంబబ్బు
కృష్ణునికీడుగా కీర్తి ఘటిల్లు
రవి కాంతయుతడువై రంజిల్లుచుండి
అలరాజుపగదీర్చు మనుజులతోడ
వటుతర విక్రమ వైభవంబలర
కలి యుగంబున మీకు ఘనపూజలమరు

మాంచల కత్తితో వేలు కోసుకుని బాలచంద్రుడికి తిలకమద్దుతుంది



మాంచాల: శ్రీ గిరిలింగంబు చెన్నకేశవుడు
వరములొసగా వర్తిల్ల గలరు
శాత్ర విజయంబు సమకూరు మీకు
ఈ యాయుధము వడినిచ్చును జయము
కలియుగంబున మీకు ఘనపూజలమరు

మాంచాల భర్త చేతికి ఖడ్గమిచ్చి యుద్ధానికి పంపిస్తుంది.



బాలచంద్రుడు: అమ్మా నేనిప్పుడు యుద్ధానికి వెళుతున్నాను, నువ్వు కూడా దీవించు.

ఐతమ్మ: సురనాథ విభవంబు సొంపొప్ప గలుగు
వీరభద్ర విజయంబుగలుగు
వినతాతనూజాత వేగంబుగలుగు
రఘు నాయకులయొక్క రాజసమొప్పు
పవనపుత్రుని మహా బలము సిద్ధించు

బాలచంద్రుడు తల్లికి నమస్కరిస్తాడు. తల్లి దీవిస్తుంది. ఖడము పట్టుకుని బాలచంద్రుడు యుద్ధానికి పరిగెత్తుకుని వెళ్తాడు.

# మూడవ అంకము



యుద్ధ శిబిరములోని సభకు మలిదేవ రాజు, బ్రహ్మనాయుడు, సేనాపతి కన్నమదాసు రణ తంత్రము చర్చింకునే సమయము, బాలచంద్రుడు ఎగిరి దూకి (సింహం పిల్ల లాగా) ప్రవేశిస్తాడు. ఆ ముగ్గురూ ఉలిక్కిపడి చూస్తారు. కన్నమదాసు కోపముగా లేచి బాలచంద్రుడిని కోప్పడుతాడు.

కన్నమదాసు: ఏ పాటి దంటవు నీవు మాకన్న
మా పేరు విన్నంత మదిలోన బెగడి
ఉభయ దళంబులు నులుకుచునుండు
సభలోన నీవుంట సహ్యంబుగాదు
సరసుడగుదువు చయ్యన చనిన
పడుచువాడవు నీవు పలుమాటలేల
కొలువులో విషయంబు గురుతెరుంగకయ?



బాలచంద్రుడు: యుద్ధము చేయాటానికి నేను వచ్చాను. నన్ను ఆపటానికి మీరెవరు? మీ కత్తికి తుప్పు పట్టిందా? మీకు పౌరుషము లేడా?

చెలగి బ్రహ్మాన్నకు జ్యేష్ట పుత్రుడవు
**తలదన్ని** బుట్టిన తమ్ముడ నేను

కన్నమదాసు చిరు నవ్వు నవ్వి,
కన్నమదాసు:  నువ్వు చిన్నవాడివి, నీకు యుద్ధమెందుకు?

బాలచంద్రుడు: చిన్నవాడంటివి చెలగియాకలన
అలనాడు గురిజాల నయినట్టిపగకు
చేపట్టి యిల్లడ చేయగాలేదె
అపుడు బాలుడనౌదు అఖిల భూపతుల
కెదిరి యుద్ధము చేయ నేనిల్చినప్పు
డపకీర్తి మాటలు నాడుట తగనె?
వినకూడదీమాట విడుము చా



బాలచంద్రుడు మలిదేవుడిని చూసి

శౌర్యంబు నీయందు చచ్చినా యేమి?
పగ యీదలేనట్టి పౌరషమేమి?

మలిదేవుడు:  నాయనా నీవు చిన్నవాడవు. అందరము యుద్ధానికి తయారుగా ఉన్నాము, కానీ, సంధి ప్రయత్నము కూడా చేయాలి గదా? అయినా ఇక్కడ మీ తండ్రి గారు బ్రహ్మనాయిడు, మీ అన్నగారు కన్నమదాసు ఉన్నారు. వారికి రణ తంత్రము తెలుసు. యుద్ధము వారికి వదిలివేద్దాము.

వలదు బాలుడా పిన్నవాడవు నీవు
సన్నపు పని కాదు సమర కార్యంబు

బాలచంద్రుడూ: పాండు భూవరునకు పౌత్రుడనగుచు
అభిమన్యుడను పేర అవని జన్మించి
వీరధర్మము చూపి వెలసినవాడ
నాడు బాలుడగానె నాయకులార



బ్రహ్మనాయుడు బాలచంద్రుడిని సాహసము చేయవద్దని వారిస్తాడు.

బ్రహ్మనాయుడు: నా ఆత్మ నందన నాకూర్మి పట్టి
పుట్టినదాదిగ బుధులనుగొల్వ

ఇట్టి ధీరత్వంబు నీ దిట్టతనము
ఏరీతి నీకబ్బె నిదియేమిచింత
ఒక బుద్ధి చెప్పె ఒప్పుగా వినుము
బ్రతికితే శుభంబులు పడయంగవచ్చు

బాలచంద్రుడు: పిడుగు చిన్నది కాదె భేదించు కొండ
చిన్న మిర్యమునందు చెడునెకార్యంబు



బ్రహ్మనాయుడు ఇక తప్పదని, బాలచంద్రుడికి రణ తంత్రము ఉపదేసిస్తాడు.

బ్రహ్మనాయిడు: సరే. మేము ఎంత వారించినా నువ్వు యుద్ధానికి తయరయ్యావు. రణ తంత్రము తెలుసుకో

తలపడునప్పుడు  తలకకుమన్న
అలుగులదీప్తికి అలుకకుమన్న

వారణ ధ్వని విని వడకకుమన్న
శరముల దీప్తికి జడియకుమన్న
సమర కాలంబున జంకకుమన్న
మొన చెడ రణములో మురియకుమన్న
బిరుదులుజారిన బెదరకుమన్న

ఘన ఖడ్గ హతులకు గతిమాలవలదు
బలములు ముట్టిన భంగంబుగాకు
సందడి రణమున శంకనొందుకుము
జయము చేసుకొనదగు సాహసస్ఫూర్తి

అని దీవిస్తాడు.



బాలచంద్రుడు తండ్రి బ్రహ్మ నాయుడుకి, మలిదేవుడికి, కన్నమదాసుకి నమస్కరించి, కత్తి తీసి ఝళిపించి,

బాలచంద్రుడు: ఇంక ఆలస్యమెందుకు, భండన భూమి చేరి శత్రువులను తుద ముట్టించుదాము.

----------------

ఈ రకముగా ఆంధ్ర భారతమనే పలనాటి యుద్ధము మొదలవుతుంది.

**నీతి: కోడి పందాలు మొదలైన జూదాలతో పగలు పెరుగుతాయి, రాజ్యాములు, వంశములు నశించుతాయి.**

## తారాగణం
## Star cast



కాసుల అమృత Kasula Amrita
బ్రహ్మ నాయుడు Brahma



కాసుల అంజలి Kasula Anjali
నలగామ రాజు Nalagama



నక్కా అవిష్కృత Nakka Avishkruta
భట్టు Bhattu



బొగ్గవరపు భావన Boggavarapu Bhavana
మాంచాల Mancala



మద్దాళి లోహిత్ Maddali Lohit
కన్నమ దాసు kannama Dasu



కాశీచైనుల రేవంత్ Kasichainula Revant
నరసింగ రాజు Narasinga Raju



పెద్దు నీలిమ Peddu Neelima
నాగమ్మ Nagamma



పొన్న శ్రీజ Ponna Srija
ఐతమ్మ Aitamma



గ్రంధి శ్రీమయి Grandhi Srimayee
బాలచంద్రుడు Balacandrudu



పొన్న శ్రీతేజ్ Ponna Sri Tej
మలిదేవుడు Malidevudu



మాదిరెడ్డి సాహితి Madireddy Sahiti
శ్రీనాథుడు Srinadhudu



మాదిరెడ్డి సంస్కృతి Madireddy Samskruti
వ్యాఖ్యాత Commentator

# Credits

| | |
|---|---|
| కథ<br>Story | కవిసార్వభౌముడు<br>Kavisarvabhauma Srinadhudu |
| దృశ్య రచన<br>Screenplay | పెద్దుసుభాష్, గ్రంధి జ్యోతి<br>Peddu Subash, Grandhi Jyoti |
| దర్శకత్వం<br>Direction | పెద్దుసుభాష్, గ్రంధి జ్యోతి<br>Peddu Subash, Grandhi Jyoti |
| అలంకరణ<br>Makeup | అనేకమైన ముద్దుగారె యశోదలు<br>Many moms with a lot of TLC, like Yasoda |
| ఛాయాగ్రాహకులు<br>Still Photography | కాసుల వేణు, పొన్న కృష్ణ<br>Kasula Venu, Ponna Krishna, |
| కూర్పు<br>Editing | పెద్దుసుభాష్<br>Peddu Subash |
| నిర్మాతలు<br>Produced by | మనబడి మిల్పిటాసు ప్రమోదం తరగతి 2016<br>Manabadi Milpitas Pramodam Class 2016 |

మూల్యం: అమూల్యం